నిరసన తెలుపుతున్న కళా జనార్దన మూర్తి, తదితరులు

ఉగ్రవాదంపై సహనం వద్దు

ముషీరాబాద్, ఏప్రిల్ 28: భారత్ శాంతి కాముక దేశమైన ఉగ్ర వాదం పై సహనం అవసరం లేదని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. త్యాగ రాయ గానసభలోని సోమవారం ఆనంద లహరి, త్యాగరాయ గానసభ ల నిర్వహణ లో ఇటీవల జమ్మూ కశ్మీర్ పహల్గాం ఉగ్ర వాదుల దాడి లో మృతి చెందిన వారికి నివాళి, ఉగ్ర వాదం పై నిరసన తెలుపుతూ సభ నిర్వహించారు. సినీ నిర్మాత దర్శకుడు మల్లం రమేశ్, వంశీ రామరాజు, రచయిత చొక్కాపు రమణ, గోపీకృష్ణ, వసంత్, శివ, సత్యనారాయణ, నిస్సార్, మానిక్, వేణు గోపాల్ కాపర్తి నరేశ్ పాల్గొన్నారు.

క్రీడా పాలసీలు తెచ్చేందుకు కృషి..

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 28: రాష్ట్రంలో సమగ్రమైన బ్యాడ్మింటన్ క్రీడా పాలసీలు తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, భారత్ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ తెలిపారు. గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో ఏర్పాటు చేసిన (బ్యాట్) వార్షిక సాధారణ సమావేశానికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు చాముండేశ్వరినాథ్, వెంకటేశ్వర్ రావు, రమేశ్ రెడ్డి , సంయుక్త కార్యదర్శులు రవికుమార్, మనోజ్ కుమార్, యూవీఎన్ బాబు (ఈవెంట్స్ అండ్ ప్రొటోకాల్) , కోశాధికారి కానూరి వంశీధర్,ఎగ్జిక్యూటివ్ మెంబర్లు పీసీఎస్ రావు, రామ్మోహన్ రావు, రంగారావు, ఏఎన్ సూరి, రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు, సుధాకర్, నాగమణిలతో పాటు రాష్ట్రంలోని 19 జిల్లాల బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు. అనంతరం బ్యాట్ సలహాదారుడిగా కోసరాజు లక్ష్మణ్, బ్యాట్ మీడియా కోఆర్డినేటర్‌గా వెంకట రమణారెడ్డిని నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్త, కోశాధికారి హర్ష, పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ రమణా రెడ్డి , జాయింట్ సెక్రటరీ ఎండీ గౌస్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ దొంగల బీభత్సం

కాపలాదారులపై కత్తులతో దాడి..

30 గొర్రెలు అపహరణ

దొంగల దాడిలో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ నవీన్

హయత్ నగర్, ఏప్రిల్ 28 : గొర్రెల మందకు కాపలాదారులుగా పడుకున్న ఇద్దరిపై దోపిడీ దొంగలు కత్తులతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో గొర్రెల మంద కాపలాదారు, కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలయ్యాయి. మరొక వ్యక్తి స్వల్పంగా గాయపడ్డారు. గొర్రెల మంద నుంచి 30 గొర్రెలను దొంగలు అపహరించారు. ఈ ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ గ్రామానికి చెందిన రాసూరి నవీన్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్. తండ్రి శ్రీశైలంకు 250 గొర్రెలు ఉన్నాయి. ఆదివారం రాత్రి నవీన్, బావమరిది శ్రీకాంత్ తో కలిసి గ్రామ సమీపంలోని సంపత్ బాల్ రెడ్డి పొలంలో ఉన్న గొర్రెల మంద వద్దకు వచ్చి పడుకున్నారు. సోమవారం తెల్లవారుజామున దాదాపు 10 మంది గుర్తుతెలియని వ్యక్తులు బొలెరో వాహనంలో వచ్చారు. వెంటనే వారి వద్ద ఉన్న సెల్ ఫోన్లను, రూ .5 వేలు నగదును లాక్కున్నారు. నవీన్ పై కత్తులతో దాడి చేయగా అతడి కుడి కన్ను, తలపై, కుడి భుజం వెనుక భాగాల్లో తీవ్రంగా గాయాలయ్యాయి. శ్రీకాంత్ మొహంపై దాడి చేయడంతో అతడి కుడికన్ను, ఇతర భాగాల్లో గాయాలయ్యాయి. బొలెరో వాహనంలో 30 గొర్రెలను ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న హయత్ నగర్ పోలీసులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. తీవ్రంగా గాయపడ్డ వారిని నవీన్, శ్రీకాంత్‌లను ఎల్బీనగర్ లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. దొంగల ముఠాను త్వరలోనే పట్టుకొని అరెస్టు చేస్తామని సీఐ నాగరాజు గౌడ్ తెలిపారు. బాధితుడు నవీన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మూగ జీవాలకు రక్షణేదీ..!

కోహెడ ఘటనతో గొర్రెల కాపరుల ఆందోళన

దొంగల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు

సిటీబ్యూరో, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ): నగర శివారుల్లో మూగ జీవాలకు రక్షణ కరువైంది. శివారులో ఉండే గొర్రె కాపర్లకు దొంగల భయం రోజురోజుకు పెరుగుతుంది. కోహెడ గ్రామ శివారులో సోమవారం తెల్లవారుజామున దొంగల బీభత్సం గొర్ల కాపరులలో మరింత భయాన్ని నింపింది. ఇల్లు వదిలి రాత్రి సమయంలో గొర్రెలు, మేకల మందల వద్ద కాపలా కాసే వారు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పశువుల దొంగలపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో దొంగల ముఠాలు చెలరేగిపోతున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల బయట రాచకొండ, సైబరాబాద్ కమిషనర్ల పరిధిలో ఈ దొంగతనాలు తరచుగా జరుగుతున్నాయి. కోహెడ వద్ద చోటుచేసుకున్న ఘటనలో బాధితుడైన గొర్రెల యజమాని కొడుకు వృత్తిరీత్యా కానిస్టేబుల్ అయినా దొంగలు ఏమాత్రం భయపడకుండా దాడి చేసి గొర్రెలను మేకలను ఎత్తుకెళ్లారు. చేవెళ్ల, పటాన్‌చెరు, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో గొర్రెలు మేకల మందల పై దొంగల ముఠాలు ఎప్పుడు కన్నేసి ఉంచుతాయంటూ చెబుతున్నారు.ఈ ముఠాలను పట్టుకోవాలని బాధితులు కోరుతున్నారు.

సీసీ కెమెరాలతో పరిశీలన ..

కోహెడలో చోటుచేసుకున్న ఘటన ను రాచకొండ పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. బాధితులు ఇచ్చిన సమాచారంతో ఆయా వాహనాల రూట్ లను గుర్తించేందుకు శివారులో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నారు. ఈ ముఠాలు పూర్తి హిందీలో మాట్లాడడంతో హైదరాబాద్ ఓల్డ్ సిటీ చెందిన వాళ్లా.. లేక ఇతర రాష్ట్రాలకు చెందిన దొంగల అనే అంశాలపై పోలీసులు విశ్లేషిస్తున్నారు. తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల్లో ఇటీవల ఇలాంటి దొంగతనాలు జరిగాయా జరిగితే ఆయన దొంగతనాలు పాల్పడిన ముఠాలు ఎక్కడివి? అనే సమాచారాన్ని సేకరిస్తున్నారు. ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ లు ఎంట్రీ పాయింట్ల వద్ద దొంగతనం జరిగిన సమయంలో ఆ రూట్లో వెళ్లిన బొలెరో వాహనాల వివరాలు పోలీసులు సేకరిస్తున్నారు.

యువకుడి దారుణ హత్య

కవాడిగూడ, ఏప్రిల్ 28:గుర్తు తెలియని దుండగులు 32 సంవత్సరాల యువకుడి తలపై బండరాయితో కొట్టి దారుణంగా హత్యచేశారు. ఈ ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హిమాయత్ నగర్ స్ట్రీట్‌నెంబర్8 వద్ద విప్లాజా అపార్ట్‌మెంట్ వద్ద చోటుచేసుకుంది. యువకుడిని స్ట్రీట్ నంబర్ 8 లోకి తీసుకెళ్లి హతమార్చారు. మృతదేహాన్ని బట్టలో చుట్టి అపార్ట్‌మెంట్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ పక్కనే ఉన్న లిఫ్ట్‌లో పడేసి పారిపోయారు. సోమవారం ఉదయం స్వీపింగ్ చేయడానికి వచ్చిన సిబ్బంది అక్కడ రక్తపు మరకలు, బట్టలు పడి ఉండటం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దోమలగూడ పోలీసులు అక్కడికి చేరుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అపార్ట్‌మెంట్‌లో ఉన్న పంజాబ్‌నేషనల్ బ్యాంక్ పక్కనున్న లిఫ్ట్‌లో మృతదేహం పడి ఉండటం గమనించారు. విషయం తెలుసుకున్న సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి, గాంధీనగర్ డివిజన్ ఇంన్‌చార్జి ఏసీపీ గురురాఘవేంద్ర, దోమలగూడ ఇనస్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐలు నిరంజన్, సాయిచంద్‌లు అక్కడికి చేరుకుని క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్‌లను రప్పించి తనిఖీలు చేసి వివరాలు సేకరించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

కవాడిగూడ, ఏప్రిల్ 28: డ్రైవర్ నిర్లక్ష్యంతో అతివేగంగా వాహనాన్ని నడపడం వల్ల జరిగిన ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ట్యాంక్‌బండ్‌పై ఈ సంఘటన చోటు చేసుకుంది. సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాలు.. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం చిట్యాల్ గ్రామానికి చెందిన అంబీర్ మధుసూదన్‌రావు ఆయన భార్య అంబీర్ శారద(50) ద్విచక్రవాహనంపై జేబీఎస్ నుంచి మెహదీపట్నంలోని తమ కుమారుడి ఇంటికి ఆదివారం రాత్రి పదిన్నరకు వెళ్తున్నారు. అదే సమయంలో ట్యాంక్ బండ్ పై నున్న తిక్కన సోమయాజులు విగ్రహం సమీపంలోకి రాగానే వెనుకనుంచి అతి వేగంగా వచ్చిన అశోక్‌లేల్యాండ్ వాహనం మధుసూదనరావు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టగా.. వారిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. భార్య శారద గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. కేసు దర్యాప్తులో ఉన్నది.

వాటర్ ట్యాంకర్ ఢీకొని ఒకరు..

వెంగళరావునగర్, ఏప్రిల్ 28 : అతివేగంతో.. అజాగ్రత్తగా దూసుకొచ్చిన వాటర్ ట్యాంకర్ అదుపుతప్పి బీభత్సం సృష్టించింది. బైక్ ను ఢీకొనడంతో వాహనదారుడు తీవ్ర గాయాలతో దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ ఎన్‌బీటీ నగర్ లో నివాసం ఉండే దంపతులు లోకేశ్వరరావు (62), సుధారాణి ఆదివారం సాయంత్రం షాపింగ్ చేసేందుకు బల్కంపేట్ మీదుగా సనత్ నగర్ కు బైక్ పై వెళ్తున్నారు. వెనుక నుంచి వచ్చిన వాటర్ ట్యాంకర్ ఒక్కసారిగా అదుపుతప్పి వీరిపైకి దూసుకొచ్చింది. వీరు ప్రయాణించే బైక్ ను ఢీకొనడంతో భార్యాభర్తలు కింద పడి గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లోకేశ్వరరావును చికిత్స కోసం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు.

వడ దెబ్బ కు వృద్ధుడు..

కాచిగూడ, ఏప్రిల్ 28: వడదెబ్బకు ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. ఏఎస్ఐ మోతీలాల్ వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు (60)కాచిగూడ రైల్వే స్టేషన్ పుట్ ఓవర్ బ్రిడ్జి సమీపంలో వడదెబ్బకు మృతి చెంది ఉన్నాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసున్నారు. వివరాలకు 9059008010ను సంప్రదించవచ్చని ఏఎస్ఐ కోరారు.

బంగ్లాదేశీయుడి అరెస్ట్

ఎండీ రషెల్

పోచారం,ఏప్రిల్28: నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా నివాసముంటున్న బంగ్లాదేశ్‌కు చెందిన ఓ వ్యక్తిని పోచారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోచారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడలోని వెంకటసాయి నగర్‌లో బంగ్లాదేశ్‌కు చెందిన రషెల్‌షేక్ అలియాస్ ఎండీ రషెల్ నివాసం ఉంటున్నాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ శివకృష్ణ సిబ్బందితో వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 2 సెల్‌ఫోన్లు, ఇక్కడి ఆధార్ కార్డ్, ఓటర్ కార్డ్, పాన్ కార్డు, కొవిడ్ 19 టీకా వేసుకున్న ధ్రువపత్రాన్ని, బంగ్లాదేశ్‌కు చెందిన ఓటర్ కార్డును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఫారినర్స్ యాక్ట్‌కింద కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. 2018లో ఇండియాకు అక్రమంగా వచ్చినట్లు పోలీసులు గుర్తించారు.

ఫేస్‌బుక్ చూసి.. లాటరీ కొని

రూ.3 లక్షలు పోగొట్టుకున్న బాధితుడు

సిటీబ్యూరో, ఏప్రిల్ 28(నమస్తే తెలంగాణ): ఫేస్‌బుక్‌లో కేరళకు సంబంధించిన లాటరీ యాడ్ చూసి క్లిక్ చేసి సైబర్ నేరగాళ్ల చేతిలో రూ.3.5లక్షలు కోల్పోయాడు ఓ వృద్ధుడు. నగరానికి చెందిన ఓ రిటైర్డ్ ఉద్యోగి ఫేస్‌బుక్ చూస్తున్నప్పుడు కేరళకు సంబంధించిన లాటరీ యాడ్ కనిపించింది. దీనిని చూసి క్లిక్ చేయగానే వాట్సాప్ లింక్ వచ్చింది. వెంటనే సైబర్‌మోసగాళ్లు బాధితుడిని సంప్రదించారు. కేరళలో లాటరీ నడుస్తున్నదని, టికెట్లు కొంటే లాభాలు వచ్చే అవకాశముందని నమ్మించారు. దీంతో ఆయన మూడు టికెట్లు కొన్నారు. కొన్ని రోజుల తర్వాత మోసగాళ్లు బాధితుడికి ఫోన్ చేసి మూడు టికెట్లలో రెండుటికెట్లకు లాటరీ తగిలిందని, ఒకదానిపై రూ.5లక్షలు, మరొకదానిపై రూ.12లక్షలు వచ్చాయంటూ చెప్పారు. వేర్వేరు నంబర్ల ద్వారా బాధితుడిని సంప్రదించి రిఫండబుల్ ట్యాక్స్ కింద కొంత డబ్బు చెల్లిస్తే తప్ప డబ్బులు చేతికందవని చెప్పారు. ట్యాక్స్ డబ్బులు లాటరీలో వచ్చిన డబ్బులతో కలిపి రిఫండ్ చేస్తారని నమ్మించారు. దీంతో బాధితుడు రూ.3,18,148లు ట్రాన్స్‌ఫర్ చేశారు. మరికొంత డబ్బు కావాలని నేరగాళ్లు డిమాండ్ చేయడంతో బాధితుడు ఒప్పుకోలేదు. తాను మోసపోయానని గ్రహించి హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇప్పుడే పెట్టుబడి పెట్టండి అంటూ..

మోసం చేస్తున్న సైబర్ మోసగాళ్లు

సిటీబ్యూరో, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ): అటూ అమెరికా.. ఇటూ ఇండియా స్టాక్ మార్కెట్లలో భారీగా ఒడిదొడుకులున్నాయి. ఇదే సమయంలో పెట్టుబడులు పెట్టి లాభాలు ఆర్జించడంటూ నమ్మిస్తూ సైబర్ నేరగాళ్లు అందిన కాడికి దోచేస్తున్నారు. తాజాగా ఓ ప్రైవేట్ ఉద్యోగికి సైబర్‌నేరగాళ్లు రూ. 50 లక్షలు మోసం చేశారు. మీర్‌పేట్‌కు చెందిన డిగ్రీ చేసిన ఓ ప్రైవేట్ ఉద్యోగి ఫేస్‌బుక్ బ్రౌజింగ్ చేస్తుండగా అస్క్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ అనే పేరుతో ఒక ప్రకటన చూసి దానిని క్లిక్ చేయడంతో ఒక వాట్సాప్ గ్రూప్‌నకు తన నంబర్ యాడ్ అయ్యింది. ఆ తరువాత ప్లే స్టోర్ లింక్‌తో యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోమని చూపిస్తూ అస్క్ మిన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. ఆ తరువాత 881 అస్క్ ఇన్సైడర్ స్ట్రాటజీ ఎక్స్ఛేంజ్ గ్రూప్ వాట్సాప్ గ్రూప్‌లో నంబర్ యాడ్ చేసి ట్రేడింగ్ గూర్చి చర్చించుకుంటున్నారు. ఇప్పుడే సరైన సమయం.. మీరు ఇన్వెస్ట్ చేసేందుకు అంటూ ప్రస్తుతం అమెరికా, భారత్‌లో జరుగుతున్న పరిణామాలపై చర్చించుకుంటూ ట్రేడింగ్‌లో ఇప్పుడు ఇన్వెస్ట్ చేయాలని సూచనలు చేశారు. దాంతో పాటు ఐపీఓలు తీసుకోవాలంటూ నమ్మిస్తూ మొదట తక్కువ మొత్తంలో పెట్టుబడులు పెట్టిస్తూ లాభాలు వచ్చాయంటూ కొంత మొత్తాన్ని డిపాజిట్ చేశారు. ఇప్పుడు మీరు ఐపీఓలు తీసుకోవాలంటూ సూచనలు చేస్తూ లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టించారు. ఐపీఓలు తీసుకోవాలంటూ మీకు 62,000 షేర్స్ అలాట్ అయ్యాయని వాటికి రూ. 58 లక్షలు చెల్లించాలని, మీ వద్ద డబ్బు లేకుంటే లోన్ వస్తుందంటూ నమ్మించారు. అయితే యాప్‌లో వాటి విలువ ఒక్కసారిగా పెరుగతూ రూ. 3.5 కోట్లు చూపించింది. అయితే మీరు తీసుకున్న లోన్ క్లియర్ అయిన తరువాత ఆ డబ్బు విత్ డ్రా చేసుకోవాలని నేరగాళ్లు సూచనలు చేసి బాధితుడి వద్ద నుంచి రూ. 50 లక్షలు వసూలు చేశారు. మరింత డబ్బు చెల్లించాలంటూ డిమాండ్ చేయడంతో ఇదంతా మోసమని గుర్తించి, రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

బహిరంగ ప్రకటన (ఫారం–సి)
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటార్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019 లోని రూల్ 9(1) క్రింద)

శ్రీ చావ శ్రీనివాస రావు యొక్క క్రెడిటార్స్‌కు గమనిక
(వెర్సటైల్ మొబైల్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క పర్సనల్ గ్యారంటార్)

1. శ్రీ చావ శ్రీనివాస రావు, నివాసం ప్లాట్ నెం.111, MLA కాలనీ, రోడ్ నెం.10సి, జూబ్లీహిల్స్, హైదరాబాద్–500034 వారిపై దివాలా ప్రక్రియ ప్రారంభించాలని CP (IB) No.370/95/HDB/2022 లో 24 ఏప్రిల్ 2025 తేదీనాటి దాని ఉత్తర్వుల ప్రకారం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ ఆదేశించినదని తెలియజేయడమైనది.
2. శ్రీ చావ శ్రీనివాస రావు యొక్క క్రెడిటార్లు ప్లాట్ నెం.1, SLV భవన్, ఇం.నెం.1–2–597/1, 2వ అంతస్తు, బరాఫ్‌బాగ్ కాలనీ, లోయర్ ట్యాంక్ బండ్, హైదరాబాద్–500029 వద్ద బ్యాంక్రప్టసి ట్రస్టీ వారికి 06–05–2025న లేదా ఆలోగా రుజువుతో వారి క్లెయింలను దాఖలు చేయవలసిందిగా సూచించబడుచున్నారు.
3. క్రెడిటార్ల క్లెయింల దాఖలుకు చివరి తేదీ:06–05–2025 సదరు క్రెడిటార్లు వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ లేదా స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా దాఖలు చేయవచ్చును.
బ్యాంక్రప్టసి ట్రస్టీ అదనపు వివరాలు:
మురళి మోహన్ చెవుటూరి, చిరునామా: పైన తెలిపిన విధంగా,
ఇమెయిల్: mohan.chevuturi@gmail.com
మొబైల్: 8978844588
రిజిస్టర్డ్ నెం.IBBI/IPA-003/00307/2020-2021/13464
తేదీ: 29–04–2025 సం/– మురళి మోహన్ చెవుటూరి,
ప్రదేశం: హైదరాబాద్ బ్యాంక్రప్టసి ట్రస్టీ
గమనిక: తప్పుడు లేదా తప్పుదారి పట్టించే క్లెయింలు దాఖలు చేసినచో ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసి కోడ్, 2016 మరియు ఏవేని ఇతర వర్తించు చట్టాలలోని నిబంధనలకు అనుగుణంగా జరిమానా లేదా జైలు శిక్ష విధించబడును.

పనస పండ్లలో గంజాయి..

రూ.2.5కోట్ల విలువైన 410 కిలోలు పట్టివేత.... ఇద్దరు అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న ఈడీ కమలాసన్‌రెడ్డి, స్వాధీనం చేసుకున్న గంజాయి బస్తాలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ): ధనార్జనే ధ్యేయంగా కొన్ని మత్తు మాఫియాలు యథేచ్ఛగా గంజాయి వ్యాపారం నిర్వహిస్తూ లక్షలు, కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నాయి. పోలీసులు, అబ్కారీ అధికారులు, టీజీన్యాబ్ అధికారులు ఎన్ని దాడులు జరిపినా, ఎంత నిఘా పెట్టినా నగరంలో గంజాయి వ్యాపారం ఆగడం లేదు. ప్రతిరోజు ఏదో ఒక చోట గంజాయి పట్టుబడుతోందంటే ఈ మత్తు వ్యాపారం ఎంతలా విస్తరించిందో, ఎంత మందిని తనకు బానిసగా మలుచుకుందో అర్థం చేసుకోవచ్చు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి నగరానికి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న మాఫియాలపై ప్రత్యేక నిఘా పెట్టడంతో పాటు నిందితులను ఎక్కడికక్కడ పట్టుకుని అరెస్టు చేయాలని జారీచేసిన ఆదేశాల మేరకు సోమవారం ఉదయం మేడ్చల్ ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంగణంలో రూ.2.5కోట్ల విలువైన 410కిలోల గంజాయిని అబ్కారీ స్టేట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని, ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ మేరకు అబ్కారీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈడీ కమలాసన్‌రెడ్డి కేసు పూర్వాపరాలను వెల్లడించారు. మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జిల్లాకు చెందిన గణేశ్ రామస్వామి డ్రైవర్. అతడికి రత్నాభాయి అనే గంజాయి వ్యాపారితో పరిచయం ఏర్పడింది. తనతో కలిసి గంజాయి వ్యాపారం చేయాల్సిందిగా గణేష్ రామస్వామికి సదరు మహిళ చెప్పడంతో అందుకు అతడు అంగీకరించాడు. గంజాయి రవాణా చేయడం కోసం డ్రైవింగ్ వృత్తిలో ఉన్న విజయ్ శంకర్ కులకర్ణి అనే వ్యక్తి సహకారం తీసుకున్నాడు. గంజాయి రవాణా కోసం ప్రత్యేకంగా మహీంద్రా మినీ వ్యాను కొనుగోలు చేశాడు. రత్నాభాయి సహకారంతో ఒడిశాలోని గంజాయి సరఫరా దారులతో పరిచయాలు పెంచుకుని, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక తదితర ప్రాంతాలకు పెద్ద ఎత్తున గంజాయి రవాణా చేస్తూ లక్షలు సంపాదిస్తున్నారు. రెండు రోజుల క్రితం గణేశ్ మరో డ్రైవర్ విజయ్ శంకర్ కులకర్ణితో కలిసి శ్రీకాకులం జిల్లా పలాసకు వెళ్లారు. అక్కడి నుంచి ఒడిశాకు వెళ్లి తక్కువ ధరలో పెద్ద ఎత్తున గంజాయి కొనుగోలు చేశారు. అయితే దారిలో పోలీసుల కంట పడకుండా ఉండేందుకు పలాసలో పనస పళ్లు కొనుగోలు చేసి, గంజాయి బస్తాలపై పరిచి మహారాష్ట్రకు బయలు దేరారు.

20 రోజులుగా మాటు వేసి..

ముందస్తుగా అందిన సమాచారం మేరకు అబ్కారీ ఎస్టీఎఫ్ బృందాలు 20 రోజుల నుంచి నిందితుల కదలికలపై నిఘా పెట్టడంతో పాటు రాష్ట్రంలోని అన్ని సరిహద్దుల వద్ద మాటు వేశారు. సోమవారం ఉదయం మేడ్చల్‌లోని ఔటర్ రింగ్ రోడ్డు వద్ద మాటువేసిన అధికారులకు మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ కలిగిన పనస పళ్ల లోడ్‌తో మహేంద్ర మినీ వ్యాన్ కనిపించింది. అప్రమత్తమైన బృందాలు వ్యాన్‌ను తనిఖీ చేశారు. అందులో ఉన్న వ్యక్తులను విచారించగా, తాము పళ్ల వ్యాపారం చేస్తామని, శ్రీకాకుళం జిల్లా పలాస నుంచి పనస పళ్లను మార్కెట్‌కు తరలిస్తున్నామని చెప్పారు. అనుమానం వచ్చిన అధికారులు వ్యానును క్షుణ్ణంగా తనిఖీ చేయగా పనస పళ్ల లోడ్ కింది భాగంలో గంజాయిని బస్తాలు దర్శనమిచ్చాయి. నిందితులిద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.2.5కోట్ల విలువైన 410కిలోల గంజాయి, రూ.8లక్షల విలువైన మహీంద్రా మినీ వ్యాన్, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేధించడంలో కీలక పాత్ర పోషించిన ఎస్టీఎఫ్ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, నాగరాజు, ఎస్ఐ జ్యోతి, వెంకట్ రెడ్డి, కానిస్టేబుళ్లు ఎండి. మౌలాలీ, వేణు కుమార్, లోకేశ్, చరణ్, శశి కిరణ్, వినోద్, శివ, రమేశ్ తదితరులను ఈడీ కమలాసన్‌రెడ్డి అభినందించారు.

హర్షసాయి పేరుతో సైబర్ మోసం

బంజారాహిల్స్,ఏప్రిల్ 28: యూ ట్యూబర్ హర్షసాయి పేరుతో కాల్ చేసిన సైబర్ నేరగాళ్లు సాయం చేయాలంటూ డబ్బులు దండుకున్న ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. షేక్‌పేట సమీపంలోని వినాయక్‌నగర్‌లో నివాసం ఉంటున్న అనురాజ్ ఎల్లారం అనే వ్యక్తి ఈనెల 10న యూ ట్యూబ్‌లో ఓ వీడియో చూసి లైక్ కొట్టాడు. కాసేపటికి గుర్తుతెలియని వ్యక్తి వాట్సాప్ కాల్ చేశాడు. కాలర్ పేరు హర్షసాయి అని ఉండడంతో యూట్యూబర్ హర్షసాయి అని భావించి కాల్ ఎత్తిన అనురాజ్ అతడితో మాట్లాడాడు. తాను కొంచెం ఇబ్బందుల్లో ఉన్నానని రూ.2లక్షలు ఇవ్వాలని కోరాడు. త్వరలో వచ్చి మిమ్మల్ని కలుస్తానని, ఏదైనా ఫంక్షన్‌లో పాల్గొంటానంటూ చెప్పాడు. దీంతో అతడి మాటలు నమ్మిన అనురాజ్ అతడు సూచించిన అకౌంట్‌కు రూ.69వేలు పంపించాడు. మరింత డబ్బు పంపించాలని డిమాండ్ చేస్తుండడంతో అనుమానం వచ్చి వాకబు చేయగా సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయినట్లు తేలింది. అనురాజ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

డమ్మీ పిస్తోల్ తో బెదిరించి దోపిడీ

ఆరుగురు నిందితులు అరెస్టు

దుండిగల్, ఏప్రిల్ 28: డమ్మీ పిస్తోల్ తో బెదిరించి తమ అకౌంట్లోకి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్న ఘటనలో దుండిగల్ పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. దుండిగల్ డీఐ సతీశ్ వివరాల ప్రకారం.. కొంపల్లి లోని అపర్ణ సెరినిటీ కాలనీలో బలగం వినోద్ కుమార్, తరుణ్‌లు పక్కపక్కన ఉండే విల్లాల్లో నివాసం ఉండేవారు. ఐదేళ్ల క్రితం వినోద్ కుమార్, తరుణ్‌తో ఓ స్టార్టప్ కంపెనీ ఏర్పాటు చేద్దామంటూ సుమారు రూ.50 లక్షలు ఖర్చు చేయించి డీల్ నుంచి తప్పుకున్నాడు. ఈ విషయమై తరుణ్.. వినోద్ కుమార్‌ను డబ్బులు అడుగుతుంటే తప్పించుకు తిరుగుతున్నాడు. అయితే కొన్నాళ్లపాటు వినోద్ కుమార్ న్యూజిలాండ్ లో ఉంటూ బిట్‌కాయిన్ వ్యాపారంలో డబ్బులు బాగా సంపాదించాడనే విషయా న్ని తెలుసుకున్న తరుణ్ ఎలాగైనా తన డబ్బులను వెనక్కి రాబట్టు కోవాలని ప్లాన్ వేశాడు. ఇదే విషయాన్ని తరుణ్.. తన బావమరిది వివేక్, స్నేహితులు సాయి కృష్ణ యాదవ్, సందీప్, మణిదీప్, దేవేందర్ గౌడ్, సుమంత్‌లతో కలిసి ప్లాన్ వివరించాడు. ఈ క్రమంలో 23న వినోద్ కుమార్.. కారులో ప్రగతి నగర్ వైపు వెళుతుండగా కారును అడ్డగించి డమ్మీ పిస్తోల్‌తో బెదిరించి అతడి అకౌంట్ నుంచి రూ.5 లక్షల 25 వేలను సందీప్, మణిదీప్, దేవేందర్ గౌడ్, వివేక్ రాజ్, నిఖిల్ చన్వీస్‌ల అకౌంట్‌లో వేయించుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు. నిందితుల నుంచి రూ.5 లక్షల 25 వేలు రికవరీ చేసుకున్నట్లు తెలిపారు.

దుబాయిలో వ్యాపారాలంటూ మోసం

బంజారాహిల్స్,ఏప్రిల్ 28: దుబాయిలో వ్యాపారాలు చేస్తుంటానని నమ్మించి నగరానికి చెందిన వ్యాపారవేత్తను వివాహం చేసుకుని మోసం చేసిన ఘటనలో భార్యపై ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఫిలింనగర్‌లోని సబ్జా కాలనీలో నివాసం ఉంటున్న వ్యాపారవేత్త సయ్యద్ హసన్ అలీకి 2021లో యూఏఈ నుంచి వచ్చిన జమీలా రవికుమార్ అనే మహిళా వ్యాపారవేత్తతో పరిచయం ఏర్పడింది. తనకు దుబాయిలో అనేక రకాలైన వ్యాపారాలున్నాయని, అక్కడి పౌరుడైన రేదా ముస్సా ఇస్మాయిల్ అహ్మద్ అలియాస్ రెజాగ్ అనే బాయ్‌ఫ్రెండ్‌తో సమస్యలు రావడంతో ఇండియాకు వచ్చానని నమ్మబలికింది. వారిద్దరి మధ్య పరిచయం పెరగడంతో ముస్లిం పర్సనల్ లా ప్రకారం ఖాజీ సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. పెళ్లయిన తర్వాత తనకు గచ్చిబౌలిలోని మైహోమ్ విహంగలో ఫ్లాట్ కొనివ్వాలని కోరడంతో ఫ్లాట్ కొనిచ్చాడు. పెళ్లయిన కొన్నాళ్లకే తన తల్లి రత్నా రవికుమార్‌కు ఫ్లాట్ కొనివ్వాలని ఒత్తిడి చేయడంతో హసన్ అలీ ఫిలింనగర్‌లోని గాయత్రీ వాలెన్సియాలో ఫ్లాట్ ఇప్పించాడు. కొన్నాళ్ల తర్వాత జమీలాకు హసన్ అలీకి మధ్యన విభేదాలు ప్రారంభమయ్యాయి. తీవ్ర మనస్తాపానికి గురైన హసన్ అలీ మరింత లోతుగా విచారణ చేయగా ఓ బ్యాంకింగ్ సంస్థను మోసం చేయడంతో జమీలా రవికుమార్ మీద దుబాయ్‌లో చీటింగ్ కేసు నమోదైందని,ఆమెను దుబాయిలోకి రాకుండా నిషేధించారని తేలింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

OLD AGE HOME

★వృద్ధులు, NRI's, లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ 'X' రోడ్, మీన్స్ హోమ్స్. భోజనం, వసతి. 7981467036, 9391039990, 6281125552.
NT-336465

HOUSE FOR SALE

★రూ. 47,00,000/-లకే ఇండిపెండెంట్ హౌస్ HMDA, RERA, విజయవాడ హైవే & సాగర్ హైవే, ఇబ్రహీంపట్నం ఫ్యూచర్ సిటీ, బ్యాంక్ లోన్. Ph: 6303493745.
NT-325253

PLOT FOR SALE

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హస్పిటల్, బీబీ నగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877.
NT-336360

LEASE/SALE

★New Godown 1800 Sft. with 2 Floor Metal Fabrication with Racks for Sale @ as is where is / Lease @ Gajularamaram. 9000240480 / 7207888295.
NT-336482

WANTED



★ప్రముఖ కంపెనీలో పని చేయుటకు "సేల్స్ మేనేజర్లు" మరియు "Accountants" (అకౌంటెంట్లు) కావలెను. Qualification: Degree / MBA, Salary: 20,000 + Incentives + Petrol Allowance. Contact: 8096403602.
NT-330861

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, డోర్ 2 డోర్ యువతీ/యువకులు కావలెను. జీతం: 25 వేలు. ఫోన్: 7670867600.
NT-325301

★HMDA & DTCP & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS/AGMS/DGMS/GMS కావలెను. 7981217883.
NT-325306

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో చేరండి... మంచి ఆదాయం సంపాదించుకునే సువర్ణ అవకాశం. అన్నిరంగాలవారు, గృహిణులు, రిటైర్డ్ ఉద్యోగులు Full/Part Time. Ph: 9866607469.
NT-336351

★అర్జెంటుగా స్త్రీ/పురుషులు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం కలదు @ L.B.నగర్ & ECIL. సంప్రదించండి: 8639570385, 9392663777, 9246663777.
NT-325308

CHANGE OF NAME

★I, VIJAYA ALA, W/o. Ala Harishwar Reddy, R/o. H.No. 3-1-163 and 164, Flat No. 516, Ashraya Apts., Gowtham Nagar, Bahadurguda, LB Nagar, K.V. Rangareddy, Pin-500 074, Telangana, have to Changed My Name from 'VIJAYA ALA' to 'GIKKOJU VIJAYA'.
NT-336358

★I, BALSHETTI VENKATESH, S/o. Balshetti Bikshapathi, R/o. H.No. 8-30, Dandumailaram (V), Ibrahimpatnam (M), Rangareddy District, Telangana-501 508. Changed My Mother's Name as "BALASHETTI ANJAMMA to BALSHETTI ANJAMMA".
NT-336358

★I, BALSHETTI VENKATESH, S/o. Balshetti Bikshapathi, R/o. H.No. 8-30, Dandumailaram (V), Ibrahimpatnam (M), Rangareddy District, Telangana-501 508. Changed My Name as "BALSHETTI VENKATESH".
NT-336359

CHANGE OF NAME

★I, BALASHETTI BIXAPATHI, S/o. Balashetti Jangaiah, R/o. H.No. 8-30, Dandumailaram (V), Ibrahimpatnam (M), Rangareddy District, Telangana-501 508. Changed My Name as "BALSHETTI BIKSHAPATHI.
NT-336359

★I, BALASHETTI PRAVEENA, W/o. Balashetti Venkatesh, R/o. H.No. 8-30, Dandumailaram (V), Ibrahimpatnam (M), Rangareddy District, Telangana-501 508. Changed My Name as "BALSHETTI PRAVEENA.
NT-336359

★I, ANUGU JAYASREE, W/o. Anugu Jagadhishwar Reddy, R/o. H.No. 12-179/301/A/1, P&T Colony, Medipally, Medchal-Malkajgiri District-500 098, Telangana. Changed My Name from BALMANI ALEMINATI to ANUGU JAYASREE.
NT-325312

LOST

★MS Druva Developers, Represented by DRUVSRI DAGGUBATI, W/o. Sundeep Daggubati, R/o. Flat No. 101, Totem Banjara, Road No. 14, Near Bhagya Nagar Studios, Banjara Hills, Hyderabad-34, have Lost My Original Link Sale Deed Document No. 5817/2013, SRO Saroor Nagar, while travelling at Tarnaka. If found, please Cont: 9073222888.
NT-329145

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205